

గడియార స్తంభం



బాపట్ల రైల్వే స్టేషన్





రాజకీయ చైతన్య
నగరి...భావపురి

- కమ్యూనిస్టు ఉద్యమాలకు కంచుకోటగా విరాజిల్లిన బాపట్ల
- మంతెనవారిపాలెంలో నాడు రాజకీయ పాఠశాలను ప్రారంభించిన గాంధీజీ
- పురాణ ప్రాశస్త్యం కలిగిన శ్రీ భావన్నారాయణస్వామి దేవాలయం
- పర్యాటక కేంద్రంగా సూర్యలంక తీరప్రాంతం
- బాపట్లలో పురుడు పోసుకున్న వరి వంగడం బీపీటీ 5204

బాపట్ల: రాజకీయ చైతన్యం కలిగిన బాపట్లలో వైఎస్సార్ సీపీ పాగా వేసింది. ఎంతో చరిత్ర కలిగిన బాపట్ల నియోజకవర్గం కమ్యూనిస్టుల నుంచి కాంగ్రెస్ పార్టీకి, అక్కడ నుంచి తెలుగుదేశం పార్టీకి, మళ్లీ రెండు దఫాలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతూ వస్తూ చివరికి వైఎస్సార్ సీపీ కంచుకోటగా మారింది. బాపట్ల ఎమ్మెల్యేగా కోన రఘుపతిని గెలిపించుకున్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో దేశ భక్తిని చాటడంలో బాపట్ల ప్రశంసనీయ పాత్ర పోషించింది. 1936లో ఆంధ్రప్రదేశ్ అవతరణలో తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశం బాపట్లలోనే జరిగింది. 1950మే 5న బాపట్ల పంచాయతీ నుంచి మున్సిపాల్టీగా ఏర్పడింది. పర్యాటక కేంద్రంగా బాపట్లకు మంచి ఖ్యాతి ఉంది. ఆక్వా రంగంలో ప్రత్యేకతను సంతరించుకుంది.

శాసన సభ్యులు వీరే

- 1952లో వేములపల్లి శ్రీకృష్ణ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎస్.వెంకటరాజు(కమ్యూనిస్టు పార్టీ)పై 2407 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1955లో మంతెనవెంకటరాజు సీపీఐకి చెందిన వేములపల్లి శ్రీకృష్ణ(కాంగ్రెస్)పై 7995 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1962లో కొమ్మినేని వెంకటేశ్వరరావు (స్వతంత్ర) కాంగ్రెస్ పార్టీకి చెందిన మంతెన సత్యవతిపై 1213 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- 1967లో కోన ప్రభాకరరావు (కాంగ్రెస్) సీపీఎం పార్టీ అభ్యర్థి కొమ్మినేని వెంకట్రావుపై 15,227 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1972లో కోన ప్రభాకరరావు (కాంగ్రెస్) స్వతంత్రఅభ్యర్థి ముప్పలనేని శేషగిరిరావుపై 2,289 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1978లో కోన ప్రభాకరరావు(కాంగ్రెస్) 189 ఓట్ల మెజారిటీతో జనతా పార్టీ అభ్యర్థి ముప్పలనేని శేషగిరిరావుపై గెలుపొందారు.
- 1983లో చంపాటి విజయరామరాజు (టీడీపీ) కాంగ్రెస్ అభ్యర్థి కోన ప్రభాకరావుపై 29432 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1985లో డాక్టరు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (టీడీపీ) కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్తెన వెంకట సత్యనారాయణరాజుపై 18,027ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1989లో చీరాల గోవర్ధనరెడ్డి (కాంగ్రెస్) టీడీపీ అభ్యర్థి పి.అచ్చంట రామరాజుపై15,583 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1994లో ముప్పలనేని శేషగిరిరావు (టిడిపి) బీఎస్పీ అభ్యర్థి కత్తిపద్మారావుపై 41,494 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 1999లో మంతెన అనంతవర్మరాజు (టీడీపీ) కాంగ్రెస్ అభ్యర్థి ముప్పలనేని శేషగిరిరావుపై13,845 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 2004లో గాదె వెంకటరెడ్డి (కాంగ్రెస్) టీడీపీ అభ్యర్థి మంత్తెన అనంతవర్మరాజుపై15,569 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 2009లో గాదె వెంకటరెడ్డి (కాంగ్రెస్) టీడీపీ అభ్యర్థి చీరాల గోవర్ధన్‌రెడ్డిపై 1363 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 2014లో కోన రఘుపతి (వైఎస్సార్ సీపీ) టీడీపీ అభ్యర్థి అన్నం సతీష్ ప్రభాకర్‌పై 5,813 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.
- 2019లో కోన రఘుపతి (వైఎస్సార్ సీపీ) టీడీపీ అభ్యర్థి సతీష్ ప్రభాకర్‌పై15,199 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

బాపట్ల నియోజకవర్గంలో సంక్షేమ ఫలాలు ఇలా..

పథకంపేరు	లబ్ధిదారులు	లబ్ధి (రూ. కోట్లలో)
వైఎస్సార్ పెన్షన్ కానుక	31,739	రూ. 361
జగనన్న అమ్మఒడి	18,411	రూ. 103.10
వైఎస్సార్ చేయూత	11,720	రూ. 59.22
వైఎస్సార్ ఆసరా	3452	రూ. 130.07
వైఎస్సార్ రైతు భరోసా	21947	రూ. 399.58
వైఎస్సార్ క్రాప్ ఇన్సూరెన్స్	14702	రూ.16.40
వైఎస్సార్ సున్నావడ్డీ	13773	రూ. 2.46
వైఎస్సార్ యంత్రసేవా	45 గ్రూపులు	రూ.1.20
వైఎస్సార్ ఇన్‌పుట్ సబ్సిడీ	17795	రూ.205.70
జగనన్న విద్యాదీవెన	3863	రూ.11.76
జగనన్న వసతి దీవెన	3817	రూ.3.67
వైఎస్సార్ బీమా	364	రూ. 4.56
వైఎస్సార్ కల్యాణమస్తు	183	రూ.1.65
వైఎస్సార్ సంపూర్ణ పోషణ	10,264	రూ.49.64 (లక్షలు)
జగనన్న గోరుముద్ద	10374	రూ.42.15 (లక్షలు)
జగనన్న విదేశీ విద్యాదీవెన	03	రూ. 51.56 (లక్షలు)
మత్స్యకార భరోసా	5431	రూ.5.43
మత్స్యకారుల డీజిల్ సబ్సిడీ	665	రూ. 1.13
మత్స్యకార బీమా	6	రూ. 60 లక్షలు
పెన్షన్ కానుక	1139	రూ.31.32
విద్యుత్ సబ్సిడీ	655	రూ. 19
మనబడి, నాడు-నేడు	210 పాఠశాలలు	రూ.450.70
జగనన్న విద్యాకానుక	14915	రూ. 3.58
వైఎస్సార్ వాహన మిత్ర	1175	రూ. 5.85
నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు	4610	రూ. 51.53
వైఎస్సార్ జలకళ	11	రూ.32.14 లక్షలు
వైఎస్సార్ సంపూర్ణ మిశ్రమ దాణా	430	రూ.8.8 లక్షలు
పశుగ్రాస విత్తనాల సరఫరా	789	రూ.16.35 లక్షలు
గడ్డి కత్తిరించే యంత్రాల పంపిణీ	10	రూ. 1.38 లక్షలు
గేదెలు పంపిణీ	1361	రూ. 10.20 కోట్లు
ఆరోగ్య ఆసరా	13600	రూ. 7.25
ఆరోగ్య శ్రీ	22532	రూ. 54.40
గ్రామ సచివాలయాలు	38	రూ. 15.20
బల్క్‌మిల్క్ యూనిట్లు	03	రూ. 47.22 లక్షలు
రైతుభరోసా కేంద్రాలు	06	రూ. 1.30 కోట్లు
వైఎస్సార్ ఆరోగ్య ఉపకేంద్రాలు	24	రూ. 4.20 కోట్లు
వైఎస్సార్ డిజిటల్ లైబ్రరీ	16	రూ. 2.56 లక్షలు

రాజకీయ పోరు

కమ్యూనిస్టు ఉద్యమాలకు 1950 నుంచి కంచుకోటగా విరాజిల్లిన బాపట్ల నియోజకవర్గానికి 1955లో కాంగ్రెస్ గట్టి పోటీ ఇచ్చింది. 1967 తరువాత అధికారం కాంగ్రెస్ పార్టీ వశమైంది. 1952లో ఏర్పడిన ఈ నియోజకవర్గానికి మొట్ట మొదటి ఎమ్మెల్యేగా కమ్యూనిస్టు పార్టీకి చెందిన వేములపల్లి శ్రీకృష్ణ ఎన్నికయ్యారు. 1967లో నియోజకర్గాన్ని కాంగ్రెస్‌పార్టీ కై వసం చేసుకుంది. 1983లో తెలుగుదేశం పార్టీ గెలుపొందగా, 1989లో కాంగ్రెస్ పార్టీ మళ్లీ పాగా వేసింది. 1994, 1999లో జరిగిన ఎన్నికలలో తెలుగుదేశంపార్టీ సొంతం చేసుకుంది. 2004, 2009లో కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకుంది. 2014లో వైఎస్సార్ సీపీ విజయకేతనం ఎగురవేసింది. బాపట్ల నియోజకవర్గంలో కోన కుటుంబం అరుదైన రికార్డును సొంతం చేసుకుంది. ప్రస్తుత ఎమ్మెల్యే కోన రఘుపతి తండ్రి కోన ప్రభాకరరావు మూడుసార్లు ఎమ్మెల్యేగా బాపట్ల నుంచి గెలుపొంది హ్యాట్రిక్ నెలకొల్పగా తండ్రి, కుమారులు బాపట్ల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందిన రికార్డు కూడా బాపట్లలో కోన కుటుంబానికే దక్కింది. 1952లో ఏర్పడిన ఈ నియోజకవర్గానికి వరుసగా 15సార్లు ఎన్నికలు జరిగాయి.

రాజకీయ పాఠశాలను ప్రారంభించిన బాపూజీ

బాపట్ల పట్టణంలోని టౌన్‌హాలులో జరిగిన సమావేశానికి 1923లో హాజరైన బాపూజీ మంతెనవారిపాలెం గ్రామంలో రాజకీయ పాఠశాలను ప్రారంభించారు.1950లో అప్పటి ప్రధాని జవహార్‌లాల్‌నెహ్రూ బాపట్లను సందర్శించి రైల్వే స్టేషన్ సమీపంలో కూడలి ప్రదేశంలో ప్రంగించారు. 1985లో ఆటల్‌బిహారీ వాజ్‌పేయి కర్లపాలెంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు దీనదయాళ్ అదే సంవత్సరం ఎన్జీవో హోమ్‌లో సభలో పాల్గొన్నారు. నీలం సంజీవరెడ్డి మంతెనవారిపాలెం, ఖాజీపాలెం గ్రామాలను సందర్శించి అక్కడ జరిగిన సభలలో పాల్గొన్నారు.

నియోజకవర్గ స్వరూపం



బాపట్ల నియోజకవర్గం బాపట్ల పట్టణం, బాపట్ల రూరల్ మండలం, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలతో విస్తరించి ఉంది.

ఓటర్ల వివరాలు

బాపట్ల నియోజకవర్గంలో మొత్తం 1,90,925

పురుషులు	మహిళా ఓటర్లు	ఇతరులు
92,803	98,112	10 మంది



నియోజకవర్గ ప్రత్యేకతలు

- బాపట్ల పర్యాటక కేంద్రంగా సూర్యలంక తీరప్రాంతం
- కార్తీక మాసంలో లక్షలాది మంది భక్తులు సముద్ర స్నానాలు చేసేందుకు వస్తారు.
- ఇంజినీరింగ్ కళాశాలతో పాటు పలు విద్యాకేంద్రాలు ఉండటంతో విద్యాకేంద్రంగా గుర్తింపు
- బాపట్లలో మెడికల్ కళాశాల ఏర్పాటు
- చరిత్ర కలిగిన శ్రీభావన్నారాయణస్వామి దేవాలయం
- ఆక్వా రంగంలో అగ్రగామి
- దేశంలోనే పేరొందిన వ్యవసాయ కళాశాల
- వ్యవసాయ కళాశాలతో పాటు వ్యవసాయ ఇంజినీరింగ్, ఆహారవిజ్ఞాన సాంకేతిక కళాశాల, ఉప్పునీటి పరిశోధన స్థానం, పోస్టు హార్వెస్టు సెంటర్, జీడి మామిడి పరిశోధన స్థానం, వరి పరిశోధన కేంద్రం బాపట్లలో నే నెలకొన్నాయి. వరివంగడం బీపీటీ 5204 బాపట్లనే పురుడు పోసుకుంది
- దేశంలోని పలు రాష్ట్రాలకు సీజన్ వారీగా పువ్వులు ఎగుమతులు జరుగుతుంటాయి.



శ్రీభావన్నారాయణస్వామి దేవాలయం

క్లుప్తంగా

బైకును ఢీ కొన్న కారు

భట్టిప్రోలు: హైవేపై అతి వేగంగా వస్తున్న కారు జంక్షన్ వద్ద బైక్‌ను ఢీ కొట్టిన ఘటన స్థానికంగా చోటు చేసుకుంది.ఈ ప్రమాదంలో ఓ మహిళ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతోంది. భీమవరం నుంచి ఒంగోలు వైపుకు వెళుతున్న కారు భట్టిప్రోలు మండలం ఎన్‌హెచ్ 216 మార్గంలో ఓలేరు జంక్షన్ వద్దకు వచ్చేసరికి కొల్లూరు మండలం కిష్కిందపాలెం నుంచి రేపల్లె మండలం నల్లూరుపాలెం వైపు బైక్‌పై వెళుతున్న ముగ్గుర్ని ఢీ కొట్టింది. బైక్‌పై నల్లూరుపాలెంకు చెందిన సృజన్‌బాబు, భార్య, మేనకోడలు ఉన్నారు. ఓలేరు జంక్షన్ వద్దకు వచ్చేసరికి కారు అతి వేగంగా ఢీ కొట్టడంతో బైక్‌పై వెళుతున్న ముగ్గురు స్పృహ తప్పి పడిపోయి తీవ్ర గాయాలపాలయ్యారు. వీరిలో సృజన్ బాబు భార్య పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తుంది. సమాచారం మేరకు 108 సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. వీరి పరిస్థితి తీవ్ర తరంగా ఉండటంతో ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్సకు మంగళగిరి ఎన్‌ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు. ఎస్ఐ కాసుల శ్రీనివాసరావును వివరణ కోరగా ఈ సంఘటనపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

జగనన్న పాలనలో పేద వర్గాలకు మేలు

కొల్లూరు : పేద వర్గాలు అణచివేతకు గురవుతున్న తరుణంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగనన్న అందించిన సంక్షేమవంతమైన పాలన ద్వారా పేద వర్గాలకు ఎనలేని మేలు జరిగిందని వేమూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు సతీమణి లక్ష్మి అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని చిలుమూరు, ఈపూరు గ్రామాలలో ఆమె ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో బడుగు, బలహీన, వెనుకబడిన వర్గాలకు జరిగిన మేలు గురించి వివరించారు. ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్సార్ సీపీకి మద్దతుగా నిలిచి వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబును, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జన హృదయనేత జగనన్నకు అండగా నిలుద్దాం

భట్టిప్రోలు: రాష్ట్ర భవిష్యత్ మరింత బాగుండాలంటే సీఎంగా వైఎస్ జగన్‌ని గెలిపించాలని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. భట్టిప్రోలులో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో బుధవారం అశోక్‌బాబు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా పేదప్రజలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌కు మద్దతుగా నిలవాల్సిన తరుణం వచ్చిందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మండల ఎన్నికల పరిశీలకులు కొండా శివప్రసాద్ రెడ్డి(ఎస్పీ రెడ్డి), గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు బండారు శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు గద్దె సుశీల, కొతరపు పద్మావతి, వైఎస్సార్ సీపీ నాయకులు, కుందేటి రమేష్, మద్దుల గిరిధర్, దారా చెన్నయ్య, తలకొల యలమంద, మేడూరి వీరయ్య, పసుపులేటి శివరామప్రసాద్, జాలాది దయమ్మ, తిరువీధుల వెంకటేశ్వర్లు, ఎస్ మనోహర్, యర్రంశెట్టి పార్థసారధి, షర్ఫుద్దీన్, బండారు దిలీప్, అబ్దుల్లాబేగ్ తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: ప్రతి పక్షాలన్నీ ఒక్కటై ప్రజల గుండెల్లో గుడి కట్టుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు కుటిల రాజకీయాలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు అన్నారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రు, కోళ్లపాలెం, గొరిగపూడి, దాసరిపాలెం, ఓలేరు గ్రామాలలో బుధవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో బొడ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావుతో కలసి అశోక్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్, ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పేదల జీవన ప్రమాణాలు పెంచేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిన సీఎం జగన్‌ను రానున్న ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు. సీఎం విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచులు నీలా ఉషారాణి, మేరుగ రంగారావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, ఎంపీటీసీ సభ్యురాలు నీలా సాంబమ్మ, పార్టీ మండల కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, మండల ఎన్నికల పరిశీలకులు కొండా శివప్రసాద రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు కొనకాల శ్రీనివాసరావు, నీలా రమేష్, జంపని మునిలక్ష్మి, యార్లగడ్డ రజనీకాంత్, పరుచూరి వేణు, జి హనుమంతరావు, మాతంగి రవీంద్ర పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు

ఈవీఎంలపై అవగాహన

వేమూరు: ఈవీఎం మిషన్లపై ఎన్నికల సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వసంతరాయుడు తెలిపారు. వేమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నియోజకవర్గంలో ఎన్నికల విధులు చేపట్టే అధికారులు, సిబ్బందికి బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నెల 13వ తేదిన ఎన్నికల కమీషన్ సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని అందువల్ల ఎన్నికల సిబ్బంది ఎన్నికల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. తహసీల్దారు కిరణ్, పోలింగ్ స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

గీత కార్మికుడి మృతి

కర్లపాలెం: తాడిచెట్టు ఎక్కుతూ పడి ఓ గీతకార్మికుడు మృతి చెందిన సంఘటన బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని యాజలి గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు యాజలి గౌడపాలెంకు చెందిన పొన్నూరు కోటేశ్వరరావు(60) కల్లు గీత కార్మికునిగా జీవనం సాగిస్తున్నాడు. బుధవారం సాయంత్రం కల్లు తీసేందుకు కోటేశ్వరరావు తాడిచెట్టు కొంతదూరం ఎక్కి స్పృహ తప్పి కింద పడిపోయాడు. గమనించిన స్థానికులు కోటేశ్వరరావును ఓ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుని భార్య వెంకటేశ్వరమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కర్లపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు.

కొల్లూరు వైద్యాధికారిపై చర్యలకు డిమాండు

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు స్థానిక మహిళా వైద్య సిబ్బంది ఫిర్యాదు
- తమను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారంటూ ఆరోపణ

కొల్లూరు : రోగుల నాడి పట్టి వైద్యసేవలు అందించాల్సిన వైద్యాధికారి అకృత్యాలు రోజురోజుకు శృతిమించడంతో సిబ్బంది అధికారులకు ఫిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పలువురు వైద్యశాల సిబ్బంది అందించిన సమాచారం మేరకు.. కొల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారిగా సేవలు అందించాల్సిన దావులూరి రవిబాబు రోగులను పరీక్షించే విషయాన్ని గాలికి వదిలి వైద్యశాలలోనే మద్యపానం చేస్తూ సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వైద్యశాలలోని స్టోర్ రూమ్‌ను మద్యపాన శాలగా మార్చిన వైద్యాధికారి రవిబాబు మద్యం సేవిస్తూ, మహిళా సిబ్బందిని లైంగికంగా వేధిస్తుండటంతో సహనం కోల్పోయిన సిబ్బంది జిల్లా అధికారుల నుంచి మండల అధికారుల వరకు శనివారం ఆధారాలతో కూడిన లిఖితపూర్వక ఫిర్యాదులను అందజేశారు. సిబ్బంది చేసిన ఫిర్యాదు మేరకు.. కొల్లూరులోని ఓ సచివాలయంలో ఇన్‌చార్జి ఏఎన్‌ఎంగా విధులు నిర్వహిస్తున్న మహిళా ఏఎన్ఎంను వైద్యాధికారి రవిబాబు కొద్ది రోజులుగా మద్యం సేవిస్తూ వేధింపులకు గురి చేస్తున్నాడు. వైద్యశాలలోని గదిలో మద్యంలో మునిగితేలుతున్న వైద్యాధికారి మహిళా ఏఎన్ఎంను గదిలోకి రావాలని సతాయించడం, ఆవిడ సెల్ ఫోన్‌కు అసభ్య పదజాలంతో కూడిన మెసేజ్‌లు పంపడం చేస్తున్నాడు. ఆయన చర్యలను సహనంగా భరిస్తూ ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆవిడను తన గదిలోకి తీసుకువస్తేనే భోజనం చేస్తానని మరో మహిళా ఏఎన్ఎం వద్ద ప్రస్తావించడంతో ఆ ఏఎన్ఎం, బాధిత ఏఎన్ఎం, సీహెచ్‌ఓగా విధులు నిర్వహిస్తున్న మరో ఉద్యోగిని వైద్యాధికారి మద్యం సేవిస్తున్న గది వద్దకు వెళ్లారు. బాధిత ఏఎన్ఎంతో వెళ్లిన ఇరువురు మహిళా ఉద్యోగులపై వైద్యాధికారి ఉగ్రరూపం ప్రదర్శించి వారిని బయటకు వెళ్లగొట్టారు. అప్పటికే మద్యం సేవిస్తూ ఉన్న వైద్యాధికారి రవిబాబు గదిలో ఉన్న బాధిత ఏఎన్ఎంను గది తలుపులు మూసి తన వద్దకు రావాలని బెదిరించడంతో బాధితురాలు అతని బారి నుంచి తప్పించుకొని గది నుంచి బయటపడింది. అక్కడితో ఆగని వైద్యాధికారి బాధిత ఏఎన్ఎంతో గది వద్దకు వెళ్లిన సీహెచ్‌ఓకు ఫోన్‌లు చేసి ఆవిడ్ని గదిలోకి తీసుకురావాలని వేధింపులకు గురి చేయడం ప్రారంభించారు. వైద్యాధికారి వేధింపులకు భయపడిన ఏఎన్ఎం విధులకు హాజరవ్వకుడా ఉన్నప్పటికీ సెల్ ఫోన్‌లకు అసభ్య మెసేజ్‌లు పంపుతూ వేధింపులకు గురి చేస్తున్నారు. ఇదే తరహాలోనే వైద్యశాలలోనే పనిచేస్తున్న మరో మహిళా ఉద్యోగిని సైతం నెల రోజులుగా సెలవులో ఉండి విధులలో తిరిగి చేరేందుకు వైద్యాధికారి సంతకం కోసం వెళ్లగా ఆ ఉద్యోగినిని సైతం అసభ్య పదజాలంతో మాట్లాడుతూ, లైంగికంగా వేధించసాగాడు. ఆమె సెల్‌ఫోన్‌లకు సైతం అసభ్య సందేశాలు పంపడంతో పాటు ఫోన్ చేసి వేధిస్తుండటంతో విసిగి వేసారిన సిబ్బంది శనివారం డీఎంఅండ్‌హెచ్‌ఓతో పాటు, జిల్లా కలెక్టర్, రేపల్లె సబ్‌కలెక్టర్, కొల్లూరు తహసీల్దార్, ఎంపీడీఓలకు ఫిర్యాదులు అందజేశారు.

కార్మికుల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం


బాపట్ల: శ్రమ జీవుల విజయానికి కార్మికుల ఐక్యతే ప్రధాన ఆయుధమని వ్యవసాయ కళాశాల డీన్ డాక్టరు వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. వ్యవసాయ కళాశాల ప్రాంగణంలో జరిగిన ప్రపంచ కార్మిక దినోత్సవంలో పాల్గొన్ని మాట్లాడారు. మేడే ప్రజా పండుగనీ, కార్మికవర్గ పోరాట పటిమకు నిదర్శనంగా నిలవడమేకాక వారి జీవితాలకు కొత్త వెలుగులు ప్రసాదించిన దినంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డిప్యూటీ డైరెక్టర్ టి. సత్యనారాయణ, ఏ-సెక్షన్ సూపరింటెండెంట్ వై అప్పారావు కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. టైమ్ స్కేల్ యూనియన్ కార్యదర్శి చేగూడిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఐటీయూ బాపట్ల జిల్లా నాయకులు, వ్యవసాయ కళాశాల బాపట్ల జోన్ టైమ్ స్కేల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవం

రేపల్లె రూరల్: కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలో పలుచోట్ల వివిధ కార్మిక సంఘాలు, యూనియన్‌లు ఆధ్వర్యంలో బుధవారం అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కార్మికులు విప్లవ జోహార్లర్పించారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో సీఐటీయూ, ఏఐటీయుసీ తదితర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని పలుచోట్ల అరుణ పతాకాలను ఎగురవేసి విప్లవ జోహార్లర్పించారు. సీఐటీయు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగంతో సాధించుకున్న హక్కుల పండుగను మేడేగా జరుపుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు. ఏఐటీయుసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆ శాఖ నాయకులు పి.నాగాంజనేయులు, జీ.బాలాజీలు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఏఐటీయుసీకి చెందిన వివిధ శాఖల నాయకులు పాల్గొన్నారు.

నగరం: ఎంతో మంది కార్మికుల ప్రాణ త్యాగాల ఫలితమే మేడే అని డీవైఎఫ్ఐ కన్వీనర్ కేవీ లక్ష్మణరావు అన్నారు. నగరంలో బుధవారం ముఠా, రిక్షా, ఆటో కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకలలో ఆయన పాల్గొని ప్రసగించారు.అన్ని యూనియన్లు కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. తొలుత మేడే జెండాను యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మరియదాసు, నాయకులు గోపి,రాంబాబు పాల్గొన్నారు.

కర్లపాలెం: కార్మికులంతా ఐకమత్యంగా ఉండాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు షేక్ కరిముల్లా తెలిపారు. మేడే సందర్భంగా బుధవారం కార్మికుల ఆధ్వర్యంలో కర్లపాలెంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న స్థూపానికి, బస్టాండ్ సెంటర్‌లో ఏఐటీయూసీ జెండాలను ఆవిష్కరించారు. తిరుమల థియేటర్ వద్ద యూరియా ముటా కార్మికులు, యాజలిలో రిక్షా కార్మికులు, కర్లపాలెం పంచాయతీ వద్ద పారిశుద్ధ్య కార్మికులు, కర్లపాలెం సెంటర్‌లో ముఠా కార్మికులు, రిక్షా, ఆటో డ్రైవర్లు, భవన నిర్మాణ కార్మికులు ఏఐటీయూసీ జెండా ఆవిష్కరించారు.



వేడుకల్లో కార్మికులతో డీన్ డాక్టర్ శ్రీనివాసరావు

బాలికపై బాలుడి లైంగిక దాడి

భట్టిప్రోలు: ఐదేళ్ల మైనర్ బాలికపై 13 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి పాల్పడిన సంఘటన మండలంలోని పెదపులివర్రులో చోటు చేసుకుంది. భట్టిప్రోలు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు పెదపులివర్రు కృష్ణా పశ్చిమ బ్యాంక్ కెనాల్‌పై నివాసం ఉంటున్న ఐదేళ్ల మైనర్ బాలికను పక్కనే నివసిస్తున్న 13 ఏళ్ల మైనర్ బాలుడు మంగళవారం లైంగిక దాడికి పాల్పడ్డాడు. మంగళవారం రాత్రి స్నానాల గదిలోకి తీసుకువెళ్లి బాలికపై మైనర్ బాలుడు అత్యాచారం చేశాడని తల్లి తిరుపతమ్మ ఫిర్యాదు చేసింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. రేపల్లె డీఎస్పీ విచారణ అనంతరం వైద్య పరీక్షలకై రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు.

కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

వేమూరు: కార్మికులు ఐక్య పోరాటాలు ద్వారా మే 1న సమస్యలను సాధించడం జరిగిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణ మోహన్ అన్నారు.వేమూరు నియోజక వర్గంలోని అమర్తలూరు మండలం కూచిపూడి, వేమూరు మండలంలోని వేమూరు, జంపని గ్రామాల్లో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జెండావిష్కరణాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కె కిరణ్, రత్న కుమారి, ధనలక్ష్మీ, పుల్లారావు, అరుణ, బుల్లిబాబు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.